ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 24.12.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అమెరికాకు చెందిన AST స్పేస్‌మొబైల్ బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రజహాన్ని కక్ష్య లో పెట్టటానికి LVM3-M6 రాకెట్ ను ఈ ఉదయం ఇస్రో ప్రయోగించనుంది.

2. న్యూఢిల్లీలో ఈరోజు 15వ పెన్షన్ అదాలత్‌కు కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షత వహిస్తారు.

3. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ మండలికి భారత్ తిరిగి ఎన్నికైందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు.

4. ఐదు మ్యాచ్‌ల మహిళల టీ20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా నిన్న విశాఖపట్నంలో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత జట్టు శ్రీలంకపై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

-----------------------

## ISRO-BLUEBIRD BLOCK-2

అమెరికాకు చెందిన AST స్పేస్‌మొబైల్ బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్య లో పెట్టడానికి LVM3-M6 రాకెట్ ను ఈ ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ఇస్రో ప్రయోగించనుంది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లోని రెండవ లాంచ్ ప్యాడ్ నుండి ఈ ప్రయోగం జరుగుతుంది. బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని అమెరికాకు చెందిన AST స్పేస్‌మొబైల్ అభివృద్ధి చేసింది. ఇది అంతరిక్షం నుండి ప్రత్యక్ష మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించడానికి తోడ్పడుతుంది. ఈ ఉపగ్రహం ప్రామాణిక స్మార్ట్ ఫోన్‌లలో 4G, 5G సేవలను

అందిస్తుంది. ఈ మిషన్ ప్రజల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరచడానికి, అంతరిక్ష ఆధారిత సాంకేతికత ద్వారా ప్రపంచ డిజిటల్ పరిధిని విస్తరించడానికి సహాయపడుతుంది.

**NSD**

------------------------

**PM PARL**

లోక్‌సభ ప్రసంగాలలో ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యతనిస్తూ, పార్లమెంట్ వేదికగా దేశ సాంస్కృతిక, భాషా వైవిధ్యాన్ని చాటిచెప్పినందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో పాటు అన్ని పార్టీల ఎంపీలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. దేశ సంస్కృతి, భాషా వైవిధ్యం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని, ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యతనివ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

------------------------

**REV. PREZ- VIGYAN AWARD**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో 2025 రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలను ప్రదానం చేశారు. విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, ఆవిష్కరణ రంగాలలో ఇది దేశంలోనే అత్యున్నత పురస్కారం. ఈ రంగాలలో విశిష్ట సేవలందించిన వారికి ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్ రెండవ ఎడిషన్‌లో, విజ్ఞాన రత్న, విజ్ఞాన శ్రీ, విజ్ఞాన యువ-శాంతి స్వరూప్ భట్నాగర్, విజ్ఞాన టీమ్ అనే నాలుగు విభాగాల కింద ఈ అవార్డులను అందజేశారు.

**NSD**

------------------------

**JITENDRA-PENSION ADALAT**

న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో ఈరోజు జరిగే 15వ పెన్షన్ అదాలత్‌కు కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంగా 24 విభాగాలు, మంత్రిత్వ శాఖలకు సంబంధించిన 1 వెయ్యి 87 దీర్ఘకాల పెన్షన్ ఫిర్యాదులను అదాలత్‌లో స్వీకరిస్తారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో

ఉన్న ఫిర్యాదులను పరిష్కరించడం, తద్వారా పెన్షనర్ల న్యాయమైన చెల్లింపును సులభతరం చేయడం ఈ అదాలత్ ఉద్దేశమని మంత్రిత్వ శాఖ తెలిపింది. కుటుంబ పెన్షన్ అందించడంలో జాప్యం, పెన్షన్లు సరిగ్గా ప్రాసెస్ చేయని విధానపరమైన జాప్యాల కారణంగా భారీ బకాయిలు ఉన్న కేసులు వీటిలో ఉన్నాయి.

**NSD**

------------------------

**AMIT SHAH VISIT-PANCHKULA VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు హర్యానాలోని పంచ్ కులాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పంచ్ కులా పోలీస్ డిప్యూటీ కమిషనర్ సృష్టి గుప్తా తెలిపారు. హోంమంత్రి పర్యటన దృష్ట్యా జిల్లాలో భద్రత కోసం 2 వేల 750 మంది పోలీసు సిబ్బందికి, 40 మంది సీనియర్ అధికారులకు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. భద్రతా లోపాలు తలెత్తకుండా, అన్ని స్థాయిల్లో సమన్వయం ఉండేలా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు సృష్టి గుప్తా తెలిపారు.

**NSD**

------------------------

**CIVIL AVIATION - INDIA**

అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ మండలికి భారత్ తిరిగి ఎన్నికైందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత విమానయానానికి గణనీయమైన ప్రపంచ గుర్తింపు లభించిందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ICAO చేపట్టిన "No Country Left Behind" కార్యక్రమానికి భారత్ మద్దతు ఇవ్వడంపై నిన్న సమీక్ష చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు తోడ్పడడంలో, ICAO ప్రమాణాలు, సిఫార్సు చేసిన

పద్ధతుల సమన్వయాన్ని ప్రోత్సహించడంలో భారత్ కీలక భాగస్వామిగా ఉద్భవించిందని రామ్ మోహన్ నాయుడు అన్నారు.

**NSD**

------------------------

**VP-PRALHAD JOSHI**

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నిన్న పార్లమెంటు భవనంలో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ తో సమావేశమయ్యారు. పారదర్శకతను పెంపొందించేందుకు, ఆహార భద్రతను పటిష్టం చేసేందుకు ఆహార, ప్రజా పంపిణీ శాఖ సంస్కరణలు, సాంకేతికత ఆధారిత చర్యల గురించి మంత్రి తనకు వివరించినట్లు ఉపరాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని వేగంగా విస్తరించడం, జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద పురోగతి, పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ముందుగానే సాధించిందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ఇంధన భద్రత, స్వచ్ఛమైన ఇంధన పరివర్తన, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మంత్రిత్వ శాఖ చేస్తున్న కృషిని ఉపరాష్ట్రపతి ప్రశంసించారు.

**NSD**

------------------------

**VP-SANATAN BOOK RELEASE**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ నిన్న న్యూఢిల్లీలో రాజస్థాన్ శాసనసభ స్పీకర్ వాసుదేవ్ దేవనాని రచించిన 'సనాతన సంస్కృతి కి అటల్ దృష్టి' అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ... మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి సందర్భంగా ఈ పుస్తకం ఒక సముచితమైన, ముఖ్యమైన రచన అని ఉపరాష్ట్రపతి అభివర్ణించారు.

**NSD**

------------------------

**GADKARI-BOOK RELEASE**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నిన్న న్యూఢిల్లీలో 'మై ఐడియా ఆఫ్ నేషన్ ఫస్ట్, రీడిఫైనింగ్ అనల్లాయిడ్ నేషనలిజం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... ఈ పుస్తకం మహాత్మా గాంధీ, బి.ఆర్. అంబేద్కర్, V.D సావర్కర్ ల ఆలోచనలు, సిద్ధాంతాలను ప్రస్తావిస్తుందని అన్నారు.

**NSD**

------------------------

**REV. CHOUHAN ANNOUNCES FARM LAWS**

నకిలీ విత్తనాలు, ఎరువులు, కల్తీ పురుగుమందుల అమ్మకాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తెచ్చేందుకు సన్నాహాలు చేస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. నిన్న నాగౌర్ జిల్లాలోని మెర్తా నగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి రైతు సదస్సులో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో రెండు కొత్త చట్టాలను ప్రవేశపెట్టనున్నట్లు  తెలిపారు. ఈ చట్టాలు అమల్లోకి వచ్చాక, నాసిరకం విత్తనాలు, పురుగుమందులు అమ్మేవారు చట్టాల నుంచి తప్పించుకోలేరని మంత్రి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద సర్వే పూర్తయిందని చెబుతూ... ఇంకా ఇళ్లు పొందని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ పథకంలోని అనేక నిబంధనలను కూడా సడలిస్తామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలోని లోపాలను సరిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

**S/B – SHIVARAJ SINGH CHOUHAN**

**NSD**

------------------------

**NT. WOMEN'S T20 CRICKET**

ఐదు మ్యాచ్‌ల మహిళల క్రికెట్ టీ20 సిరీస్‌లో భాగంగా నిన్న విశాఖపట్నంలో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత జట్టు శ్రీలంకపై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. భారత్ 11.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. షఫాలీ వర్మ 34 బంతుల్లో 69 పరుగులు చేసింది. ఈ విజయంతో భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 తో ఆధిక్యంలో నిలిచింది. సిరీస్‌లో తర్వాతి మ్యాచ్ ఎల్లుండి తిరువనంతపురంలో జరగనుంది.

**NSD**

------------------------

**MANDAVIYA-SPORTS INTERNSHIP**

దేశంలో యువత ప్రతిభను ప్రోత్సహించేందుకు, క్రీడల పర్యావరణ వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఒక నిర్మాణాత్మక వేదికను రూపొందించే లక్ష్యంతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నిన్న సమగ్ర ఇంటర్న్‌షిప్ విధానాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా మంత్రిత్వ శాఖ, దాని స్వయంప్రతిపత్తి సంస్థలలోని కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులకు అర్థవంతమైన ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తామని తెలిపింది.

**NSD**

------------------------

**SHUKLA MP-I 24.12.2025**

**MANDAVIYA-SPORTS INTERNSHIP**

The Union Ministry of Youth Affairs and Sports has launched a Comprehensive Internship Policy aimed at creating a structured, large-scale platform for nurturing young talent and strengthening the country’s sports ecosystem. The Ministry said that the initiative will provide meaningful internship opportunities to college and university students across the Ministry and its autonomous bodies, offering them first-hand exposure to sports governance, administration and allied professional domains. The initiative aims to build a robust talent pipeline in sports

governance, administration, sports science, anti-doping, event management and athlete support services.

Addressing the launch, Youth Affairs and Sports Minister Dr. Mansukh Mandaviya said that the initiative will empower young minds to contribute meaningfully to the country's sporting journey. The Minister said that the internship programme will enable the youth to gain hands-on experience and make a long-term impact in nation-building through sports and open doors of sports governance and administration for them. Mr Mandaviya noted that the programme addresses the growing requirement for professionally trained manpower as India expands its sporting infrastructure, strengthens governance reforms and enhances its global sporting footprint.

Under the policy, 452 internships will be offered annually across the Ministry of Youth Affairs and Sports and its key institutions, including the Sports Authority of India, National Anti-Doping Agency and National Dope Testing Laboratory.

**CB/RISHU/ADARSH/0350**

**SKS:: MS NP-I**

**23.12.2025**

**AMIT SHAH VISIT-PANCHKULA VISIT**

Extensive security arrangements have been made in view of Union Home Minister Amit Shah's visit to Panchkula tomorrow. Panchkula Police Deputy Commissioner Srishti Gupta said, in view of his visit, 2750 Haryana Police personnel and 40 senior officers have been given the responsibility for security in the district.

**(SRISHTI GUPTA - 28 SECONDS)**

She said that robust arrangements are being made to ensure that there are no security lapses and that coordination is maintained at every level. Thorough arrangements have also been made to ensure that the general public does not face any inconvenience.

During the visit, Amit Shah will take part in a series of official programmes covering a conference on the cooperative sector, Haryana Police passing-out parade, unveiling the statue of former Prime Minister Atal Bihari Vajpayee. The visit will conclude with Shah's participation in the

Haryana government's state-level programme to mark Veer Bal Diwas, scheduled at the Indradhanush Auditorium in Sector 5, Panchkula.<>

**ASHWINI KUMAR SHARMA/CHANDIGARH/MAIL/NET/0009 HRS**

**ISRO**

The Indian Space Research Organisation (ISRO), through NewSpace India Limited, will launch the BlueBird Block-2 communication satellite on the LVM3-M6 mission at 8:54 this morning. The launch will take place from the Second Launch Pad at Satish Dhawan Space Centre, Sriharikota.

The mission will use LVM3, India's most powerful launch vehicle. It strengthens India's record in reliable and cost-effective commercial space launches.

The BlueBird Block-2 satellite has been developed by AST SpaceMobile of the United States. It is designed to provide direct mobile broadband connectivity from space. The satellite aims to support 4G and 5G services on standard smartphones. It will be especially useful in remote and underserved areas.

The mission will help improve public connectivity, support communication during emergencies, and expand global digital access through space-based technology.

**SHUKLA** **MP-I** **24.12.2025**

**CIVIL AVIATION - INDIA**

Civil Aviation Minister Ram Mohan Naidu has said that India has been re-elected to the International Civil Aviation Organization - ICAO Council with one of the highest mandates. In a social media post, the Minister said that Indian aviation has earned significant global recognition under the leadership of Prime Minister Narendra Modi. Mr Naidu informed that he undertook a review of India's support to ICAO's 'No Country Left Behind initiative' yesterday. He said that India has emerged as a key partner, extending assistance to developing countries and promoting the harmonization of ICAO Standards and Recommended Practices.

CB/**ARZOO/SAUMYA/0528**

**GAURAV** **EP I**
**23.12.25**

**JITENDRA-PENSION ADALAT**

Minister of Personnel, Public Grievances and Pensions Dr. Jitendra Singh will chair the 15th Pension Adalat at Indian Institute of Public Administration (IIPA) in New Delhi tomorrow. In total, 1,087 long standing pension grievances pertaining to 24 Departments and Ministries will be taken up in the Adalat for redressal. Personnel, Public Grievances and Pensions Ministry said the Adalat is envisaged to resolve the long-pending grievances thereby facilitating payment of the rightful due of the pensioners. These include cases involving huge arrears due to delays in the commencement of family pension or procedural delays where pensions have not been processed and disbursed correctly.
**<><>Pallavi/1932 hrs**

**GAURAV** **EP-1**
**23/12/2025**
**REV. PREZ- VIGYAN AWARD**

President Droupadi Murmu today conferred the Rashtriya Vigyan Puraskar 2025 at a function held at Rastrapati Bhavan in New Delhi. This is the nation's highest recognition for exceptional contributions in the fields of science, technology, and innovation. In the second edition of Rashtriya Vigyan Puraskar, the awards were given under four categories, including Vigyan Ratna, Vigyan Shree, Vigyan Yuva-Shanti Swarup Bhatnagar and Vigyan Team. A report:

**V/C-SAKLEN (ENG)/ANKIT (HINDI)**

***<u>In the second edition of the award, Padma Vibhushan Prof. Jayant Vishnu Narlikar has been honoured with Vigyan Ratna award posthumously. Prof. Narlikar was a renowned Indian astrophysicist and cosmologist who developed the Hoyle-Narlikar theory to unify gravitation and matter creation, providing a framework for a steady-state universe in the 1960s. Eight scientists including Dr Yusuf Mohammad Seikh, Jayan N, Prof. Mahan Maharaj were conferred with Vigyan Shree award. Fourteen young scientists including Ankur Garg of ISRO, Prof</u>***

***Amit Kumar Agarwal of IIT Kanpur, Prof. Arkaprava Basu of IISc Bengaluru were awarded under the Vigyan Yuva-Shanti Swarup Bhatnagar category. While the Vigyan Team award was given to Team Aroma Mission CSIR.***

***Rashtriya Vigyan Puraskar has been instituted to honour outstanding and inspiring contributions of scientists, technologists and innovators working individually or in teams across the broad landscape of science and technology and technology led innovations. With Anand Kumar, Saklen Akhtar for Akashvani News, Delhi.***

**SAKLEN/ANKIT/ANAND/1904**

**GAURAV EP I**
**23.12.25**
**PM PARL**

Prime Minister Narendra Modi has extended compliments to Lok Sabha Speaker Om Birla and MPs across party lines for highlighting India’s cultural and linguistic diversity on the floor of Parliament as regional-languages take precedence in Lok-Sabha addresses. In a social media post, Mr Modi said, this is gladdening to see as India’s cultural and linguistic diversity is everyone's pride.

**<><>Suparna/1900 hrs**

**GAURAV EP-I**
**23.12.2025**
**VP-PRALHAD JOSHI**

Union Minister of Consumer Affairs, Food and Public Distribution and New and Renewable Energy Pralhad Joshi today called on Vice-President C. P. Radhakrishnan at the Parliament House. In a social media post, the Vice-President said that he was briefed on the Department of Food and Public Distribution’s reforms, technology-driven measures to enhance transparency and strengthen food security. Mr Radhakrishnan noted the Ministry of New and Renewable Energy’s rapid expansion of solar and wind power capacity, progress under the National Green Hydrogen Mission, and early achievement of renewable energy targets. The Vice-

President also lauded the Ministry’s contribution to energy security, clean energy transition, and towards becoming Viksit Bharat by 2047.

**<><>RISHU/PALLAVI/2037 HRS**

**GAURAV :: SUSHMAA EP-I**
**23.12.25**

**REV. CHOUHAN ANNOUNCES FARM LAWS**

Union Agriculture Minister Shivraj Singh Chouhan has said that the government is preparing to introduce strict laws to curb the sale of fake **seeds, fertilisers and spurious manure**. He was addressing a state-level farmers’ conference held in Merta City of Nagaur district today. Mr. Chouhan stated that two new laws will be introduced in the upcoming session of Parliament. Once these laws come into force, those selling substandard seeds and pesticides will not be able to escape action. He informed that the survey under the Pradhan Mantri Awas Yojana has been completed. Beneficiaries who have not yet received house need not worry. He added that several conditions of the scheme will also be relaxed. The Union Minister further said that the government is working to address shortcomings in the Pradhan Mantri Fasal Bima Yojana.

**SB - SHIVRAJ SINGH CHOUHAN**
**JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/PIB/2058 HRS**

**GAURAV EP-I**
**23.12.2025**

**VP-SANATAN BOOK RELEASE**

Vice-President C P Radhakrishnan today released the book Sanatan Sanskriti Ki Atal Drishti, authored by the Speaker of the Rajasthan Legislative Assembly, Vasudev Devnani in New Delhi. Addressing the event, the Vice-President described the book as a timely and significant contribution, especially as the nation commemorates the 100th birth anniversary of former Prime Minister Bharat Ratna Atal Bihari Vajpayee.

**<><>ARZOO/PALLAVI/2102 HRS**

**SKS NP II 23.12.2025**

**NT. WOMEN'S T20 CRICKET**

In Women's cricket, India defeated Sri Lanka by seven wickets in the

2nd T20 International of the five-match series in Visakhapatnam tonight. Chasing the target of 129 runs set by Sri Lanka, India reached the target in 11.5 overs. For India Shafali Verma scored a blistering unbeaten 69 runs off 34 balls. For Sri Lanka, Kawya Kavindi, Malki Madara and Kavisha Dilhari took a wicket each. Earlier, India Women won the toss and opted to bowl. Batting first, Sri Lanka scored 128 for 9 in the stipulated 20 overs. Harshitha Samarawickrama was the highest scorer for Sri Lanka with 33 runs. For India, Vaishnavi Sharma and N. Shree Charani claimed two wickets each.

Led by captain Harmanpreet Kaur, India are playing five T20s against Sri Lanka, as part of their Women's T20 World Cup preparations. With this win, India is leading the five-match series 2-0. The next match of the series will be played on 26 December in Thiruvananthapuram.<>

**CB/NET/2156 HRS**

**SKS** **NP-1**
**23.12.2025**

**GADKARI-BOOK RELEASE**

Union Minister Nitin Gadkari today launched a book My Idea of Nation First: Redefining Unalloyed Nationalism in New Delhi. Addressing the event organized by Indira Gandhi National Centre for the Arts, the Minister said that the book highlights the thinking and principles of Mahatma Gandhi, B.R. Ambedkar and Vinayak Damodar Savarkar. Mr Gadkari highlighted that various chapters of the book focus on the pre-independence and post-independence periods, and the circumstances that arose and their consequences for the nation. He added that the book significantly stresses on the challenges faced by the country post-independence, especially following the partition with Pakistan, and the resulting religious conflict.

**(BYTE- GADKARI**

**https://x.com/ians_india/status/2003502279803175290?s=20)**

**RISHU/ADARSH/2245 HRS**

**SKS:: MS NP-I**

**23.12.2025**

**AMIT SHAH VISIT-PANCHKULA VISIT**

Extensive security arrangements have been made in view of Union Home Minister Amit Shah's visit to Panchkula tomorrow. Panchkula Police Deputy Commissioner Srishti Gupta said, in view of his visit, 2750 Haryana Police personnel and 40 senior officers have been given the responsibility for security in the district.

**(SRISHTI GUPTA - 28 SECONDS)**

She said that robust arrangements are being made to ensure that there are no security lapses and that coordination is maintained at every level. Thorough arrangements have also been made to ensure that the general public does not face any inconvenience.

During the visit, Amit Shah will take part in a series of official programmes covering a conference on the cooperative sector, Haryana Police passing-out parade, unveiling the statue of former Prime Minister Atal Bihari Vajpayee. The visit will conclude with Shah's participation in the Haryana government's state-level programme to mark Veer Bal Diwas, scheduled at the Indradhanush Auditorium in Sector 5, Panchkula.<>

**ASHWINI KUMAR SHARMA/CHANDIGARH/MAIL/NET/0009 HRS**